# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 18 ఏప్రిల్ 2025





## వసతి గృహాలు,గురుకులాల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం





మిగతా 5లో

## ఇక్రిసాట్‌లో చిరుత పట్టివేత

: జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు



మిగతా 2లో

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



◆ సమస్యలు సత్వర పరిష్కారం

: టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

◆ రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

మిగతా 4లో



## ఎండు గంజాయి పట్టివేత

మునిపల్లి మేజర్ న్యూస్ : మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న 130గ్రాములు ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఎస్సై రాజేష్ నాయక్ పట్టుకున్నారు గురువారం నాడు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారులో అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్న కు ఎస్సై తెలిపారు వారి వద్ద నుంచి గంజాయి కారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.





మిగతా 8లో

## భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్

:ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



మిగతా 8లో

## గురువులు బోధించిన మార్గంలో విద్యార్థులు పయనించాలి...
## దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : గురువులు బోధించిన మార్గంలోని విద్యార్థులు పయనించాలని దుద్యాల ఆశ్రమం పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పిజిహెచ్ఎం కంది రాజేశ్వర్ పదవి విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడారు.. విద్యార్థులు చదువుతోపాటు సనాతన ధర్మాన్ని విలువలను కూడా నేర్చుకోవాలి అన్నారు.. గురువులు నేటి సమాజానికి ఎంతో అవసరమని జ్ఞాన సంపదకు పుట్టినిల్లు గురు బోధనలే అని ఆయన వివరించారు.. క్రమశిక్షణతో కూడిన.. విలువలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం ప్రధానోపాధ్యాయులు సత్యకుమార్ ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు రామచంద్ర చారి బి శ్రీనివాస్ విజయ్ కుమార్ ప్రసన్నకుమార్ మారుతి.. కె.వి రవీందర్.. గోపి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఇక్రిసాట్‌లో చిరుత పట్టివేత
## : జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....పటాన్ చెరు వద్ద వున్న అంతర్జాతీయ పంటల పరిశోధనా కేంద్రం ఎ ఇక్రిసాట్ పరిసరాల్లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. చిరుతను చూశామని ఇక్రిసాట్ అధికారులు, స్థానికులు తెలపడంతో అటవీశాఖ తక్షణమే స్పందించింది. అధికారులు అక్కడ బోన్లు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు.అత్యాధునిక టాప్ కెమెరాల ద్వారా చిరుత కదలికలను గుర్తించిన అధికారులు, గురువారం తెల్లవారుజామున బోనులో చిరుతను విజయవంతంగా బంధించారు. అనంతరం అటవీశాఖ అధికారులు ఆ చిరుతను జాగ్రత్తగా హైదరాబాదులోని నెహ్రూ జూ పార్క్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ... ప్రజలు అప్రమత్తంగా ఉండడం వల్లే ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగాం అని తెలిపారు. చిరుత ఆరోగ్యంగా ఉందని, ప్రస్తుతానికి జూ పార్క్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా అటవీ అధికారి శ్రీధర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ కు మళ్లీ పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు
## : మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



చిన్నశంకరంపేట :మేజర్ న్యూస్ .....ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కెసిఆర్ కు మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కెసిఆర్ రాజకీయ కార్యదర్శి. శేరి సుభాష్ రెడ్డి తెలిపారు గురువారం ఆయన చిన్న శంకరంపేటమండల కేంద్రంలో చలో వరంగల్ బహిరంగ సభకు సంబంధించిన వాల్ రైటింగ్ వ్రాసిన. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ ల్లో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజ తోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు బీఆర్ఎస్ ఏర్పడి 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రజత ఉత్సవ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఎందుకు చేయడం లేదని ఆరోపించారు అర్హతలు ఉన్న రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు మహిళలకు 2500 పింఛన్ ప్రతి మహిళకు అందిస్తామని మహిళలను మోసం చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ముఖ్య నాయకులపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు కెసిఆర్ 10 ఏళ్లలో నాలుగు లక్షల కోట్లు అప్పు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే 1,70,000 కోట్లు అప్పు చేశారని తెలిపారు కమిషన్లు వచ్చే వాటికే ప్రభుత్వం పేమెంట్ చేస్తుందని విమర్శించారు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు మెదక్ నియోజకవర్గం నుండి వరంగల్ సభకు తరలి వెళ్లేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు సభకు వెళ్లే వారికోసం వాహనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి మామిళ్ల ఆంజనేయులు బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు బిఆర్ఎస్ చిన్న శంకరంపేట పట్టణ అధ్యక్షుడు ఏమా చంద్రం మాజీ సర్పంచ్ రమేష్ బి ఆర్ ఎస్ వి నరేష్ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## అంత్యక్రియల్లో పాల్గొన్న
## యువ నాయకులు సాగర్ షట్కర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ తండ్రి శేకలి బాలయ్య మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న యువ నాయకులు సాగర్ షట్కర్ అనంతరం వారికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ సంగయ్య చరణ్ గౌడ్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ మాజీ ఎంపిటిసి కృష్ణ సంగీపు దుర్గారెడ్డి వీర్ శెట్టి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో భూ భారతి రైతులతో అవగాహన

### -భూభారతి చట్టం రైతుల
### -చుట్టం రైతు అవగాహన సదస్సు
### -ప్రగతి పథకం సకల మన -ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం
### -ఎంతో ప్రతిష్టంగా -చేపడుతున్న భూభారతి
### - ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,
### తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి





తూప్రాన్ /మనోహరాబాద్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా లో మొదటగా ఉమ్మడి మండలంలో గురువారం భూ భారతి చట్టం రైతుల పాలిట వరమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్ లో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు.

భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్, విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, జెడ్పిసిఓ ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, ఆర్ ఐ ప్రేమ్ కుమార్, ప్రియాంక, మంజుల, నవీన్, ఆంజనేయులు, రాజు, మహేందర్, సన్నీ మనోజ్, సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులు నాయకులు రవీందర్ గుప్తా, శ్రీకాంత్, మామిళ్ళ కృష్ణ, భగవాన్ రెడ్డి, రైతులు పాల్గొని కలెక్టర్ తోని కొన్ని సమస్యల కోసం అడిగిన సమస్యకు పరిష్కారం చెప్పారు పాల్గొన్నారు

## పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
### – టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: రైతుల పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. కొండాపూర్. గొల్లపల్లి పీఏసీఎస్ సెంటర్ల ఆవరణంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. రైతుల పండించిన పంటను కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రెండు లక్షల వరకు ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత. సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్. రైతు భరోసా కింద ఎకరాకు 6000 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు, ఎంపీడీవో శ్రీనివాస్. సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి. మాణిక్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. సొసైటీ సెక్రటరీ సిరాజ్. మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్. నర్సింలు. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మల్లారెడ్డి. నరసింహారెడ్డి. బల్వంత్ రెడ్డి. జగదీష్. నర్సింలు. అనిల్. గురు రాజ్. శ్రీనివాస్ గౌడ్. నర్సింగ్ రావు దేశ్పాండే. జానయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ ఘరానా నిందితులు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా, కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలపిచేడ్ మండలంలోని చిట్కుల్ గ్రామం వద్ద మంజీరా నదిలో 4 నెలల పసికందును హత్య చేసి శవాన్ని నీటిలో పడేసిన హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసి, విజయవంతంగా ఛేదించబడింది. గురువారం మెదక్ జిల్లా డీఎస్పీ ఆదేశాల మేరకు, మెదక్ రూరల్ సర్కిల్ సీఐ శ్రీ జి. రాజశేఖర్ రెడ్డి కేసును విచారించి, క్రిమినల్ నంబర్ 21/2025, సెక్షన్లు 61(2), 103(1), 238 మరియు 3(5) బీఎన్ఎస్సు ప్రకారం దర్యాప్తు జరిపారు.

**మొత్తం నిందితులు: 3 మంది**

1. రాతల దీప్లా ( పాప తాత)
2. రాతల భూలి ( పాపా అత్త)
3. నూనవత్ గాయత్రి ( పాప తల్లి)

పోలీసులకు తప్పుదారి పట్టించే ఉద్దేశంతో నిందితులు మొదట తమ కుమార్తె గాయత్రి మరియు మనవరాలు 4 నెలల పాప అమ్ములు ఇద్దరు మిస్సింగ్‌గా ఫిర్యాదు చేయగా, దర్యాప్తులో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు తాము 4 నెలల పాపను చాముండేశ్వరి గుడి వద్ద గల మంజీరా నదిలో పడేసినట్లు అంగీకరించారు. మోటివ్: గాయత్రీకి తన భర్త నుంచి విడాకులు తీసుకుని తిరిగి పెళ్లి చేయాలనుకొని, ఆ పెళ్లికి అడ్డుగా ఉండవచ్చని భావించినందునే నిందితులు ఈ దారుణానికి పాల్పడ్డారు.

గురువారం ముగ్గురు నిందితులని అరెస్ట్ చేసి . వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లు, ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకోబడింది. అనంతరం వారి ఆరోగ్య పరీక్ష నిర్వహించి, మెదక్ కోర్టుకు హాజరుపర్చారు. 14 రోజుల న్యాయ హిరాసత కోసం అభ్యర్థించబడింది. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన మెదక్ రూరల్ సీఐ శ్రీ జి. రాజశేఖర్ రెడ్డి , అతని దర్యాప్తు బృందాన్ని జిల్లా పోలీస్ అధికారి ప్రశంసించారు.ఇటువంటి ఘోర నేరాలు చేసిన వారికి కఠిన శిక్షలు తప్పవని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

## చిరుత సంచారంతో కలకలం

**- ఇక్రిసాట్‌లో చిరుత పట్టివేత**

**- సంగారెడ్డి జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు**



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం వద్ద ఉన్న అంతర్జాతీయ పంటల పరిశోధనా కేంద్రం, ఇక్రిసాట్ పరిసరాల్లో చిరుత పులి సంచారం కలకలం రేపింది. చిరుతను చూశామని ఇక్రిసాట్ అధికారులు, స్థానికులు తెలపడంతో అటవీశాఖ తక్షణమే స్పందించింది. అధికారులు అక్కడ బోన్లు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. అత్యాధునిక ట్రాప్ కెమెరాల ద్వారా చిరుత కదలికలను గుర్తించిన అధికారులు, గురువారం తెల్లవారుజామున బోనులో చిరుతను విజయవంతంగా బంధించారు. అనంతరం అటవీశాఖ అధికారులు ఆ చిరుతను జాగ్రత్తగా హైదరాబాదులోని నెహ్రూ జూ పార్క్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ... ప్రజలు అప్రమత్తంగా ఉండడం వల్లే ఈ



ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగామని తెలిపారు. చిరుత ఆరోగ్యంగా ఉందని, ప్రస్తుతానికి జూ పార్క్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు తెలిపారు.

## కేసీఆర్ కు మళ్లీ పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు

**: మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**



చిన్నశంకరంపేట :మేజర్ న్యూస్: ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కెసిఆర్ కు మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కెసిఆర్ రాజకీయ కార్యదర్శి. శేరి సుభాష్ రెడ్డి తెలిపారు గురువారం ఆయన చిన్న శంకరంపేటమండల కేంద్రంలో చలో వరంగల్ బహిరంగ సభకు సంబంధించిన వాల్ రైటింగ్ వ్రాసిన. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ ల్లో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజ తోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు బీఆర్ఎస్ ఏర్పడి 24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రజత ఉత్సవ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని విమర్శించారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఎందుకు చేయడం లేదని ఆరోపించారు అర్హతలు ఉన్న రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు మహిళలకు 2500 పింఛన్ ప్రతి మహిళకు అందిస్తామని మహిళలను మోసం చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ముఖ్య నాయకులపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు కెసిఆర్ 10 ఏళ్లలో నాలుగు లక్షల కోట్లు అప్పు చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే 1,70,000 కోట్లు అప్పు చేశారని తెలిపారు కమిషన్లు వచ్చే వాటికే ప్రభుత్వం పేమెంట్ చేస్తుందని విమర్శించారు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు మెదక్ నియోజకవర్గం నుండి వరంగల్ సభకు తరలి వెళ్లేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు సభకు వెళ్లే వారికోసం వాహనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి మామిళ్ల ఆంజనేయులు బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు బిఆర్ఎస్ చిన్న శంకరంపేట పట్టణ అధ్యక్షుడు ఏమా చంద్రం మాజీ సర్పంచ్ రమేష్ బి ఆర్ ఎస్ వి నరేష్ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## చెట్ల పోతారం ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిధిలోని చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్యాన్ పూర్ సిస్టమ్ పరిశ్రమ వారి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధులు సుదీప్ సంగమేశ్వరన్, నేకర్ బస్వా రాజ్ తో కలిసి ప్రారంభించారు.

సుమారు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు త్రాగు నీటి కోసం అందజేశారు. ఈ ప్లాంట్ ప్రారంభ సమావేశంలో పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ...విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల తాగునీటి కోసం అడిగిన వెంటనే పాఠశాలకు 1,000 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చేసిన మన స్యాన్ ఫ్యూర్ సంస్థ ప్రతినిధులకు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జీఎం రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ హెచ్‌ఆర్, రాజ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి,ఉపాధ్యాయులు షాకీర్ హుస్సేన్, శ్యాంసుందర్, సుభాస్కర్, వేణుబాబు, జగదీష్, కాశీనాథ్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి మండలం, ఐకెపి ఆధ్వర్యంలో, ఖాదిరాబాద్ ,కెరూర్, బిజిలి పూర్, గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని ఖాధీ రాభాద్, కేరూర్, బిజిలి పూర్ గ్రామాలలో, ఐకెపి ఆధ్వర్యంలో, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినారు. కనీస మద్దతు ధర దొడ్డువడ్లు ఏ గ్రేడ్ రూ ,2320. సాధారణ రకం రూ, 2300 .సన్న వడ్ల ధర రూపాయలు 2320.బోనస్ రూ,500 .మొత్తం కలిపి రూ2820. . ప్రతాప్ రమేష్ జోషి మాట్లాడుతూ, రైతులు మునుముందు దొడ్డు వడ్లకు బదులు, సన్నవడ్లు పండించి లాభం పొందాలని ప్రభుత్వ ఉద్దేశం. రైతులు ఆలోచించి సన్న వడ్లు పండించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి లాభం పొందాలన్నారు .ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు, మంత్రి దామోదర రాజనర్సింహకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి, వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, పరిమిల, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ్ రెడ్డి ని సన్మానించిన మండల నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ఆదర్శ్ రెడ్డిని జిన్నారం మండల టిఆర్ఎస్ నాయకులు గురువారం రామచంద్రపురం లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. ఆదర్శ్ రెడ్డి ని కలిసిన వారిలో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్,నాయకులు రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శాంత, వర్మ రెడ్డి, గోపి గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంగం ఏర్పాట్లు





కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు కొరకై ఈరోజు హైదరాబాదులోనే నాంపల్లి లో గల రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సొసైటీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరావు ని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటుకై విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ , బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ బిజెపి కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు ఘనపురం హరీష్ గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్ , ఎనగండ్లబూత్ అధ్యక్షులు లింగం, శ్రీశైలం , మాందాపూర్ బూత్ అధ్యక్షులు శేఖర్ మండల సీనియర్ నాయకులు వెంకట్ గారు శివప్రసాద్ మహేష్ యాదవ్ గారు మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

◆ సమస్యలు సత్వర పరిష్కారం : టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ◆ రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.





కొండాపూర్ మేజర్ న్యూస్: భూభారతి తో రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారం. భూభారతి ఆర్ వో ఆర్ చట్టం 2025 ద్వారా రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.

రైతులకు భూభారతి ఆర్వో ఆర్ చట్టం 2025 పై అవగాహన సదస్సును గురువారం , కొండాపూర్ మండలానికి సంబంధించిన భూభారతి అవగాహన సదస్సును మల్కాపూర్ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి సందేశాన్ని రెవెన్యూ అధికారులు చదివి వినిపించారు . అనంతరం ముఖ్య అతిథులు గా హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం జై జవాన్ జై కిసాన్ నినాదంతో ముందుకెళు తున్నది అన్నారు మన దేశ రక్షణ కోసం సైనికులు ఎంతగానో శ్రమి స్తున్నారన్నారు.దేశ ప్రజలకు ఆహార అందించడం కోసం ఎండ, వానలకు లెక్క చేయక రైతులు పాడిపంటలు పండించి మనకు ఆహారాన్ని అందిస్తున్నారని మనదేశ ఆర్థిక ప్రగతిలో రైతుల భాగస్వామ్యం మరువలేనిది అన్నారు.

అలాంటి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన లోప భూయిష్టమైన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తీసుకొచ్చి అధికార వికేంద్రీకరణ జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తెస్తూ లిఏప్రిల్ 14వ తేదీన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 20 25 ను అమల్లోకి తీసుకువచ్చిందిలి అన్నారు. ఈ చట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ద్వారా రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారమయ్యేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. గతంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు, సిసిఎల్ఏ కు వెళ్లేవారు. కానీ నూతన చట్టంలో ఎక్కడికక్కడ సమస్య పరిష్కరించేలా నూతన చట్టం రూపొందించినట్లు తెలిపారు.ఎక్కడైనా తప్పు జరిగితే కోర్టుకు వెళ్లి సమయం వృధా చేసుకోకుండా పై అధికారులకు అప్పీలు చేసుకునే అవకాశం రైతులకు నూతన చట్టం ద్వారా కలిగిందన్నారు. భూ పరిపాలనలో ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల అనేక మార్పులు వచ్చాయన్నారు. ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణకు నూతన చట్టందోహదపడుతుందన్నారు.

ఒక రిజిస్ట్రేషన్ లేదా పౌతీ చేయాలంటే సంబంధిత అర్జీదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు సర్వే మ్యాప్ గ్రామస్థాయిలో విచారణ లాంటి కార్యక్రమాలు భూభారతిలో ఉండడం వల్ల తప్పులు జరిగే అవకాశం తగ్గిందన్నారు. దీంతో భూ పరిపాలనలో పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ఈ నూతన చట్టం వల్ల సాదా బైనామాల సమస్య పరిష్కరించవచ్చన్నారు. ఏప్రిల్ 2014 ముందు ఉన్న సాదా బై నామాలను రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే వెసులుబాటు నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల ఏర్పడిందన్నారు

ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ ప్రభు మార్కెటింగ్ చైర్మన్ కుమార్, కొండాపూర్ తహసీల్దార్ అశోక్, మండల రెవెన్యూ అధికారులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లు, శ్రీకాంత్ రెడ్డి. మాణిక్ రెడ్డి. వ్యవసాయ అధికారులు గణేష్. రవి. మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి. మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్. నర్సింలు. మల్లారెడ్డి. నరసింహారెడ్డి. నర్సింలు. నర్సింగ్ రావు దేశ్పాండే. ప్రభుదాస్. గురు రాజ్. భాస్కర్ రెడ్డి. రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ల నందు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండలం కె వెంకట పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బైండ్ల నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజిరెడ్డి గారు ఉచితటాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 200 పైగా ప్రజలకు ఉచిత టాబ్లెట్లు బిపి షుగర్ టెస్టులు మరియు అవసరమైన వారికి 60 మందికి పైగాచెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి సంబంధిత శరీర సంబంధవ్యాధులకు గాను ఉచితంగాను ఆపరేషన్ చేయించడానికి 60





మందికి పైగా రిఫర్ మల్లారెడ్డి గారి సౌజన్యంతో చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కె వెంకట పూర్ సెక్రెటరీ ప్రేమ మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ పుజీత మనీష దుర్గా స్తుతి హరి హెూమ్ ఎ స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్ హరి కృష్ణ గట్టు ప్రశాంత్ గ్రామ ప్రజలు మజీ ఎంపిటిసి సిద్ధ రాములు సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి సోమన్న మహిపాల్ స్వామి రాజేందర్ పరిశయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కాసకైలాస్ నర్సింలు పోశయ్య పాల్గొన్నారు ప్రజలు సద్వినియోగం చేసుకొని బైండ్ల నందు గారిని అభినందించారు

### నిజాంపేట ఎస్ఐ ని సన్మానించిన గౌడ సంఘం నాయకులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి రాజేష్, ను నిజాంపేట మండల గౌడ సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ కులస్తులు మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఎల్లా గౌడ్, అంజా గౌడ్,తాజా మాజీ ఉపసత్యనారాయణ గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



### నేడే రాయికోడ్ డివిజన్ అత్మ కమిటీ చైర్మన్ మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి : మంత్రి దామోదర్ రాజనర్సింహ

## రాక



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ మార్కెట్ కమిటీ యార్డు కార్యాలయంలో శుక్రవారం నాడు సాయంత్రం 04:00 గంటలకు రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మరియు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నాలచెరు కచూర్ రావు తెలిపారు ఈ యొక్క ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ముఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు. హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.కావున మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మిత్రులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సుహాసిని పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి కి ఆహ్వానం

- మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో ఈనెల 20వ తేదీన సుహాసిని పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను సిద్దిపేట లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి సుహాసిని పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆ సంఘం సభ్యులు హరీష్ రావు కి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రెసిడెంట్ నాగేష్, నాగనాథ్, వేణు, రమేష్, సతీష్, రాజు, మల్లేశం, రవి, సంతోష్, వంశీ, అజయ్, అభిలాష్, రాము, జగన్, కిరణ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ తండ్రి శేకలి బాలయ్య మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రాహానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ మల్లేశం శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి కృష్ణ రాపర్తి రవి, శంకర్ హన్మండ్లు, సంగీపు దుర్గారెడ్డి డేవిడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు,గురుకులాల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి కలెక్టర్

### ● విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ వర్షములతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారుప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలోపరిశుభ్రత తో పాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కేజీ.బీవీ బాలికల రెసిడెన్సి లో పాఠశాలలోని వంట





గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా?మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా ?అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.



# శాలిపేట మిర్జాపల్లి ల లో వడగండ్ల వానలు

### ● నేలరాలిన చేతికందిన పంటలు.● తడిసి ముద్దయిన ధాన్యం.● పలుగ్రామాల్లో విరిగిన కరంటు స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ల పరికరాలు .● ఆందోళన చెందుతున్న అన్నదాతలు

చిన్నశంకరంపేట :మేజర్ న్యూస్..... చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం గాలివాన బీబ త్సవాన్ని సృష్టించింది శాలిపేట్ మిర్జాపల్లి తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది ఒక్కసారిగా గాలివాన రావడంతో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది గాలివానకు మండలంలోని వివిధ గ్రామాల్లో చేతికి అందిన పంట నేలరాలింది మామిడి తోటల్లో మామిడి కాయలు నేల రాలే చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి గాలివాన బీబత్సం తో పాటు వడగండ్ల వర్షం కురుడంతో చేతికి అందిన పంట నేల రాలిందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు కొన్ని గ్రామాల్లో భీకర గాలి వాన కారణంగా చెట్లు విరిగి పడి కరంటు సరఫరా పరికరాలు విరిగి పడ్డాయి అప్పులు తెచ్చి పంటలను సాగు చేస్తే చేతికి అందిన పంట నేలపాలు అయిందని పలువురు రైతులు కన్నీటి పర్యంతమై ఆవేదన వ్యక్తం చేశారు పంట సాగు కోసం తెచ్చిన అప్పులు




ఎలా తీర్చాలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్న అన్నదాతలకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కెఎస్ ఎలక్ట్రానిక్స్ షోరూం ను ప్రారంభించిన మన భీన్ ఫౌడర్, ఎంఏ ముఖీమ్

### ✦ యువత ఆర్థికంగా ఎదగాలి : మన భీన్ ఫౌండర్, ఛైర్మెన్ ఎంఏ ముఖీమ్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ సోదరుడు ఏర్పాటుచేసిన కేఎస్ ఎలక్ట్రానిక్ షో రూమ్ ను సుప్రీంకోర్టు న్యాయవాది, మన బిన్ ఫౌండేషన్ ఛైర్మన్ ఎంఏ ముఖీమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆర్థికంగా బలపడాలంటే వ్యాపార రంగంలో రాణించాలన్నారు. ఈ వ్యాపారంలో యజమాని తోపాటు మరో నలుగురు ఆర్థికంగా బలపడటం జరుగుతుందన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి మరో నలుగురికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ గ్రామాల, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ :న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని చిన్న ముబారక్ పూర్ గ్రామనికి చెందిన బస్వరాజ్ ఖేడ్ మున్సిపల్ లో వాటర్ సప్లై సూపర్వైజర్ గ విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో గురువారం మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగ్రహానికి వెల్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్ పాటిల్ రామ్ రెడ్డి రాజన్న, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, ఈశ్వరప్ప జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో గురువారం సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మాజీ వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, అంజిరెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రం ల లోనే ధాన్యం విక్రయించాలి

## తహాశీల్దార్ మన్నన్

చిన్న శంకరంపేట:మేజర్ న్యూస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మన్నన్ రైతులకు సూచించారు గురువారం మండల పరిధిలోని రుద్రారం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా తహా సిల్దార్ మన్నన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర మరియు సన్న వడ్లకు ప్రత్యేక బోనస్ అందించేందుకు ప్రభుత్వం ఐకేపీ,మరియు ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సంబధిత శాఖ అధికారులద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో రుద్రారం తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తాజా మాజీ ఎంపీటీసీ పులిగోరు శివకుమార్ ఐకెపి ఏపిఎం లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శి అనురాధ సిసి రాజు మహిళా సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు



# మహీంద్రా విశ్వవిద్యాలయంలో ఈనెల 23, 24 తేదీలలో వీసీల సమావేశం

## - నెక్ట్స్ జనరేషన్ లీడర్స్‌పై దృష్టి

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్‌లోని 150 పైగా ప్రముఖ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు ఈనెల 23, 24వ తేదీలలో హైదరాబాద్‌లోని మహీంద్రా విశ్వవిద్యాలయంలో సమావేశం కానున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ) సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్‌పర్సన్, మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడురి తెలిపారు. భారత్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2025 (బీహెచ్ఈఎస్)గా పిలిచే ఈ సదస్సును కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ), మహీంద్రా యూనివర్సిటీకి చెందిన ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ తో కలిసి నిర్వహిస్తుందన్నారు. 'భారత ఉన్నత విద్యలో నెక్ట్స్ జనరేషన్ లీడర్ల నిర్మాణం' అనే థీమ్‌తో ఈ సమావేశం జరగనుందన్నారు. రెండు రోజుల ఈ సమావేశంలో ప్రముఖ ఆలోచనాపరులు, విధాన రూపకర్తలు, విద్యా దార్శనికులు, పరిశ్రమ నాయకుల ముఖ్య ఉపన్యాసాలు, ప్లీనరీ సెషన్లు, ప్యానల్ చర్చలు కలవన్నారు. నెక్ట్స్ జనరేషన్ లీడర్స్ తయారు చేయడంపై వంద మంది వైస్ చాన్సలర్స్ చర్చించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (సీఐపీయూ) చీఫ్ ప్యాట్రన్, ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాహుల్ వీ కరాడ్, మాట్లాడుతూ ఈ యుగంలో విద్యా నాయకత్వానికి వేగవంతమైన దృష్టి, గ్లోబల్ ఆలోచన, విలువలతో కూడిన దృక్పథం అవసరమన్నారు. ఇది సమాజ మార్పు, ప్రపంచ పోటీకి సిద్ధమైన దార్శనికులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం హాజరు కానున్నారని చెప్పారు. గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా నాక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, ఎన్బీఏ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుద్ధే పాల్గొంటారన్నారు. ఇంకా సీఐపీయూ గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ గోపాల్ పాఠక్, గ్లోబల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ టీఐఈ చైర్మన్ మురళి బుక్కపట్నం, సీఐపీయూ గౌరవ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జీకే. శిరూడే పాల్గొంటున్నారు. ఏప్రిల్ 24న జరగనున్న ప్లీనరీ సెషన్‌లో ముఖ్యాంశాలు.. వచ్చే దశాబ్దంలో విద్యా నాయకత్వ వికాసం, విద్యను 'సాఫ్ట్ పవర్'గా ఉపయోగించే దిశగా దృష్టికోణం, పరిశోధన సామర్థ్య నిర్మాణంలో ప్రభుత్వ – ప్రైవేట్ భాగస్వామ్యం, డిజిటల్ యుగానికి అనుగుణమైన నాయకత్వ నైపుణ్యాలు, పరిశోధన, ఆవిష్కరణలలో నాయకత్వాన్ని తీర్చిదిద్దడం తదితర ఉంటాయి. ఈ సదస్సు భారత ఉన్నత విద్యకు ఒక దిశానిర్దేశక వేదికగా నిలవనుంది. ఈ సెషన్లలో వర్జీనియా టెక్, సావిత్రీబాయి పూలే పుణే యూనివర్సిటీ, నిక్‌మార్ యూనివర్సిటీ, బిట్స్ పిలాని, ఐఐఎం తిరుచిరాపల్లి, సార్లా బిర్లా యూనివర్సిటీ, శ్రీశ్రీ యూనివర్సిటీ, సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, బెర్లిన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఇన్నోవేషన్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) వంటి దేశీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖ అధ్యాపకులు, ప్రతినిధులు పాల్గొననున్నారు. సీఐపీయూ అనేది లాభాపేక్షలేని సంస్థగా పని చేస్తుంది. ఇది దేశ, విదేశీ వేదికలలో తృతీయ, ఉన్నత విద్య, విశ్వవిద్యాలయ స్థాయిల అభివృద్ధి, ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తూ ఉంటుంది.

# నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగరానికి జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు మోటార్ల బిగించుకోవడం జలమండలి అధికారుల దృష్టికి వచ్చింది. దీని వల్ల మిగిలిన వినియోగదారులకు.. లో- ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతోంది. ఇలా చేయడం చట్టరీత్యా నేరం.ఈ నేపథ్యంలో జలమండలి విజిలెన్స్ అధికారులు క్రమంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేసారు. గురువారం రోజున ఓ అండ్ ఎం డివిజన్ నంబర్-5, నారాయణగూడ పరిధిలోని పర్దాగేట్ ప్రాంతాలో ఓ అపార్ట్మెంట్ లో నల్లాకు మోటార్లు బిగిస్తున్నారని స్థానికులు జలమండలి విజిలెన్సు అధికారులకు వాటప్స్ లో సమాచారం అందించారు.. దీంతో స్పందించిన అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 6 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అపార్ట్మెంట్ లో మొత్తం 6 ఫ్లోర్ లు ఉండగా.. ఆయా యజమానులు ఫ్లోర్ ఒకటి చొప్పున 6 మోటార్లు బిగించి నీటిని తోడడం కొసమెరుపు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.

### పాశం యాదగిరి కి డాక్టర్ శ్రీధర్ రెడ్డి పురస్కారం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పేరుతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఏటా ప్రదానం చేసే ధర్మనిధి సాహిత్య పురస్కారానికి ఈసారి ప్రముఖ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకుడు పాశం యాదగిరి ఎంపికయ్యారు.శ్రీధర్ రెడ్డి సతీమణి డాక్టర్ బి. విజయలక్ష్మి పరిషత్తులో నెలకొల్పిన ఎండోమెంట్ నుంచి ఏటా ఈ పురస్కారం అందజేస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే ఒకటో తేదీన సాయంత్రం ఐదున్నరకు పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే సభలో పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాశం యాదగిరికి పురస్కారం అందచేస్తారని పేర్కొన్నారు.పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తారని డా.చెన్నయ్య తెలిపారు.

# ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఏప్రిల్ 30వ తేదీ లోగా ఆస్థి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ - చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి**



చందానగర్,మేజర్ న్యూస్ : 2025-2026 సంవత్సరానికి సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను చెల్లించి ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి కోరారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రెవిన్యూ విభాగం తొ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉప కమీషనర్ గారు మాట్లాడుతూ.. ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఏప్రిల్ నెల ముందస్తు లక్ష్యమైన 64.41 కోట్లు (ఎర్లీ బర్డ్ పథకం ద్వారా)వసూలు చేయాలని, సెలవు రోజులలో కుడా ఆస్థి పన్ను వసూలు చేయాలని అదేశించారు.గృహస్తులు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను 5 శాతం రాయితీతో ముందస్తుగా చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకొని తమ గృహ, వాణిజ్య ప్రాంతాలకు సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించాలని కోరారు. ఈనెల 1వ తేదీ నుంచి ఎర్లీ బర్డ్ పథకం ప్రారంభమైందని, ఈనెల 30 వరకు మాత్రమే ముందస్తు పన్ను చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.2024- 25 ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించిన వారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ పథకానికి అర్హులు అని ఉప కమీషనర్ గారు తెలిపారు.శుక్రవారం, శనివారం, ఆదివారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెలించుకోవచ్చని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఉప కమిషనర్ పి. మోహన్ రెడ్డి కోరారు.ఈ సమావేశం లొ ఏఎంసి శ్రీ మహేందర్ రెడ్డి , టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా...హైస్కూల్‌లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్ లోని శాంతి నికేతన్ హైస్కూల్‌లో గురువారం 'కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే' ను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీ త రాము యాదవ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పట్టభద్రుల వేషా ధారణతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిన్నారులు కొత్త దశలోకి అడుగు పెడుతు న్నందుకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా పాడై పోయిన పవర్ బోర్ ను పరిశీలించి స్థానికుల వినతి మేరకు మరమ్మ త్తు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా, ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచి నీటి సరఫరా సమయాలపై దృష్టి సారించాలని ఆయన అధికారులను కోరారు. పవర్ బోర్ మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసు కుని వచ్చినందుకు బస్తీ వాసులు ఈ సంద ర్భంగా కార్పొరేటర్ ను శాలువాతో సన్మానిం చి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ యాద వ్, బస్తీవాసులు సుగుణమ్మ, సతీష్, రాంలీ ల, కళావతి,లక్ష్మి, స్వప్న, రాంబాబు, సతీష్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ డివిజన్‌లో ఘనంగా బిజెపి ఆవిర్భావ వారోత్సవాలు

**బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ భువన విజయ గ్రౌండ్స్ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షులు సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కమలం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు రఘురాం, బాలాజీ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు, శ్రావణ్, ఆకుల రాము, జిల్లా అధికార ప్రతినిధి తోటరమేష్, డివిజన్ కార్యదర్శి మురళి, మాజీ డివిజన్ అధ్యక్షులు హరిబాబు, ప్రేమ్, శేఖర్, జగదీష్, వెంకటరమణ, నర్వ పవన్, జిల్లా మహిళా మోర్చా సెక్రెటరీ సెన్సార్ బోర్డు మెంబర్ రేవతి, మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ లహరి, తోట ప్రశాంత్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

## - పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు సూచించారు. గురువారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని దుర్గా గార్డెన్ లో భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వల్లూరి క్రాంతి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. కొనుగోలు, అమ్మకం దారునికి, మ్యుటేషన్ సందర్భంలో నోటీసు విధానాన్ని అమలు చేయాలన్నారు. నోటీసు అమలు చేశాక అభ్యంతరాలు ఉంటే ఇరువురి వాదనలు విని పోర్టల్ లో అప్లోడ్ చేసి పరిష్కరించాలన్నారు. ఈ చట్టంపై ఈ నెల 30 వరకు మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి రవీంధర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ సరస్వతి, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు తదితలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రం ల లోనే ధాన్యం విక్రయించాలి

## : చిన్న శంకరంపేట తహాశీల్దార్ మన్నన్

చిన్న శంకరంపేట:మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మన్నన్ రైతులకు సూచించారు గురువారం మండల పరిధిలోని రుద్రారం లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా తహా సిల్దార్ మన్నన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర మరియు సన్న వడ్లకు ప్రత్యేక బోనస్ అందించేందుకు ప్రభుత్వం ఐకేపీ,మరియు ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు రైతులకు ఏదైనా ఇబ్బంది ఉ ంటే తమ దృష్టికి తీసుకురావాలని సంబధిత శాఖ అధికారులద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో రుద్రారం తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తాజా మాజీ ఎంపీటీసీ పులిగోరు శివకుమార్ ఐకెపి ఎపిఎం లక్ష్మీనారాయణ



పంచాయతీ కార్యదర్శి అనురాధ సిసి రాజు మహిళా సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది శశికుమార్

మునిపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఏ.జగనును గురువారం హైకోర్టులో తెలంగాణ హైకోర్టు న్యాయవాది, మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతురి శశి కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఏ జగన్ కు హైకోర్టు న్యాయవాది శశికుమార్ పూలబొకే, శాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కందుల జయశ్రీ ని కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్,జొన్నాడ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వట్టిపల్లి మండలం, ఐకెపి ఆధ్వర్యంలో, ఖాదిరాబాద్ ,కెరూర్, బిజిలి పూర్, గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని ఖాధీ రాభాద్, కేరూర్, బిజిలి పూర్ గ్రామాలలో, ఐకెపి ఆధ్వర్యంలో, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినారు. కనీస మద్దతు ధర దొడ్డువడ్లు ఏ గ్రేడ్ రూ ,2320. సాధారణ రకం రూ, 2300 .సన్న వడ్ల ధర రూపాయలు 2320.బోనస్ రూ,500 .మొత్తం కలిపి రూ2820. . ప్రతాప్ రమేష్ జోషి మాట్లాడుతూ, రైతులు మునుముందు దొడ్డు వడ్లకు బదులు, సన్నవడ్లు పండించి లాభం పొందాలని ప్రభుత్వ ఉద్దేశం. రైతులు ఆలోచించి సన్న వడ్లు పండించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి లాభం పొందాలన్నారు .ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు, మంత్రి దామోదర రాజనర్సింహకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి, వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, పరిమిల, ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీయుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో అడ్మిషన్ కరపత్రం ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ






గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ పల్లెపహాడ్ లో ఎంపీయుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో 2025-2026 నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల కొరకు పాఠశాల యొక్క కరపత్రాన్ని ఆవిష్కరించిన గజ్వేల్ మండల ఎంఈఓ వై.కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రైవేట్ స్కూల్లో లేని విద్య ప్రభుత్వ పాఠశాలలో అందివ్వడం జరుగుతుందని ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన టీచర్స్ చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలు, క్రీడలు, విలువలు, సామాజిక స్పృహ వంటి అనేక విషయలపై అవగాహన కూడా కల్పిస్తారు అని అన్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ గురువారం నుండి ముంపు గ్రామాలలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో ఎల్ కే జీ నుండి 7 తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించడం జరుగుతుంది. పాఠశాలలో ఉన్న వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలకు మంచి విద్య మంచి భవిష్యత్ అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో 'బ్రదర్ హుడ్ డే'

**- సామాజిక అవగాహనను ప్రోత్సహించడానికి నిర్వహించిన గీతం స్టూడెంట్స్ క్లబ్ చరైవేతి**



పటాన్ చెరు మేజర్ న్యూస్.....రుద్రారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బ్రదర్ హుడ్ డే'ని ఇటీవల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యార్థి విభాగం చరైవేతి నిర్వహించింది. గీతం ఆతిథ్య విభాగం ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, బాలల మనస్సులో సామాజిక అవగాహన, ఐక్యత, కరుణను పెంపొందించేందుకు లక్ష్యించారు. ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా, నోటి ఆరోగ్యం, పరిశుభ్రతను ప్రోత్సహించడానికి మహేశ్వర మెడికల్ కళాశాల వైద్యుల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అక్కడే దంత పరీక్షలు జరిపి, మంచి నోటి సంరక్షణ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు.బాలల వ్యక్తిగత భద్రత, శరీర స్వయం ప్రతిపత్తి వంటి సున్నితమైన అంశాలను విడమరిచి చెప్పారు. తమను తాము రక్షించుకోవడానికి, సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకోవడానికి అవసరమైన జ్ఞానాన్ని వారికి వివరించి, మంచి స్పర్శ, చెడు స్పర్శలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరికీ ఉపయోగపడే స్టేషనరీ కిట్లు, శీతల పానీయాలను పంపిణీ చేశారు.మొత్తం మీద ఈ కార్యక్రమం, గీతం యొక్క సమగ్ర విద్య, సమాజ శ్రేయస్సుకు నిదర్శనంగా నిలిచి, పాఠశాల బాలలపై శాశ్వత ముద్ర వేసింది అనడంలో అతిశయోక్తి లేదు.



# భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్ అతికించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అతికిచడం జరిగింది. సంగారెడ్డి జిల్లా నుంచి గులాబీ దండు వేలాదిగా కదంతొక్కలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. కేసీఆర్ బహిరంగ సభతో దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బిఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, శివరాజ్ పాటిల్, మాజీ కౌన్సిల్ సభ్యులు, శ్రీనివాస్ నాయక్, విద్యాసాగర్ రెడ్డి, ముబిన్ మోహియొద్దిన్, నసీర్ భాయ్, సత్యం, సతాని శ్రీశైలం, మన్నె మల్లేశం, శ్రీధర్ రెడ్డి, కొడురి అంజన్న , సాతాని శ్రీశైలం, శ్రీధర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, చౌదరి ప్రకాష్, రాజు, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ వదొని రాజు, విజయ్ కుమార్, బరాడి సాయి, బోడపల్లి అవినాష్, దిడిగే నాగేష్, బెజ్జాల సాయి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు దప్పు నర్సింహులు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సున్నం కిరణ్, డబ్బా నాని, సోము, నాగుల విజయ్ కుమార్, సత్యనారాయణ, పెద్ద గౌడ్ జబ్బర్, తదితరుల పాల్గోన్నారు.

# అంగన్వాడీ సెంటర్ లో వార్షికోత్సవం



మునిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఉన్న బోడిశెట్పల్లి గ్రామ అంగన్వాడీ సెంటర్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొత్తం అంగన్వాడీ సెంటర్ని అందంగా ముస్తబుగా తయారు చేశారు పిల్లలకు వార్షికోత్సవ ఫలితాలు ఇవ్వడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొని సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమానికి అతిథి గా పాఠశాల ప్రాధానోపాధ్యాయులు వసంత్ గారు వచ్చారు. అంగన్వాడీ టీచర్ సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు ఎంతో చేస్తుంది వ2-ున పాఠశాలలు మనం కాపాడుకోవాలి, అంగన్వాడీ సెంటర్ లో ప్రాథమిక పాఠశాల నడుస్తుంది, పిల్లలకు రోజు ఆటలు పాటలు నేర్పించడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుంది ఆటలా వల్ల ఆరోగ్య వస్తుందని అందరికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయా సరిత పెరిష తదితరులు పాల్గొన్నారు .

# గురు మార్గమే సన్మార్గం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి మహారాజ్ అంబికా శివ యోగి మహారాజ్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : గురువులు నేర్పిన బాటలో నేటి విద్యార్థులు పయనించాలని అదే వారికి సన్మార్గమని దుద్యాల మహారాజ్ అన్నారు గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంది రాజేశ్వర్ పదవి విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు భారతదేశంలో గురువులు ఒక ప్రత్యేక స్థానంలో ఉన్నారన్నారు ప్రపంచంలో మరి ఎక్కడ గురువులకు ఇంతటి మహోన్నత స్థానం లేదని అన్నారు ప్రపంచంలోనే సనాతన ధర్మం ఒక భారతదేశంలోని ఉందని అందుకే గురువు స్థానంకు ఇచ్చే విలువ ఒకటేనన్నారు తాను రేగోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తుండగా రాజేశ్వర్ సార్ తనకు విద్యా బోధనలు చేశారని గుర్తు చేసుకున్నారు ఇలాంటి గురువులు నేటి సమాజానికి అవసరమన్నారు జ్ఞాన సంపదకు పుట్టినిల్లు గురు హృదయమేనని అన్నారు విద్యా బోధనతో పాటు సమానంగా నేటి హిందూ సమాజం దాగి ఉన్న సనాతన ధర్మాన్ని విలువలు కూడా విద్యార్థికి నేర్పించాలన్నారు ఈరోజుల్లో కొందరు శిష్యులకు గురువులు ఎదురుపడితే మొహం తిప్పుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు ఆ రోజుల్లో తాము గురువు ఎదురుపడితే ఎదురేగి నమస్కారం చేసుకునే వారమన్నారు ఈ కార్యక్రమం కి పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యత స్వీకరించిన సత్య కుమార్ అధ్యక్షత వహించగా మండల విద్యాధికారి వెంకటేశం అల్లాదుర్ మండల విద్యాధికారి ధనుంజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రాచారి బి శ్రీనివాస్ ప్రసన్నకుమార్ తుమ్మల మారుతి కేవీ రవీందర్ గోపి రామకృష్ణ గౌడ్ ప్రధానోపాధ్యాయులు విట్టల్ విజయకుమార్ టింకటి సాయిలు పలువురు ఉపాధ్యాయులతో పాటు స్థానిక తెలుగు ఉపాధ్యాయుడు బేతయ్య తన స్వహస్తాలతో సన్మానపత్రాన్ని రచించి సభలో ఆవిష్కరించారు.




# డివిజన్ అభివృద్ధి కొరకే అధికారంతో సమీక్ష సమావేశం నిర్వహించిన

## కార్పొరేటర్ పుష్ప నగేష్ రామచంద్రపురం







రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,ఎఎంసి సురంజన్,ఇంజనీరింగ్ డిఈ నరేంద్ర,ఎఈ దివ్య తేజ,ఎలక్ట్రికల్ డిఈ లక్ష్మీప్రియ,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్,కమ్యూనిటీ ఆఫీసర్ జ్యోతి,ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య,ఎలక్ట్రిసిటీ ఎఈ తిరుపతమ్మ,యుబిడి మేనేజర్ మానస,హెచ్ఎంయూఎస్ డిజిఎం శివకృష్ణ,మేనేజర్ లోకేష్,నేషనల్ హైవే ఎఈఈ శ్రీకాంత్,డాక్టర్ కల్పన,సానిటేషన్ ఎస్ఆర్పి మల్లికార్జున్,ఇతర ఇతర అన్ని విభాగాల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశంలో జరుతున్న జరగనున్న పనుల అభివృద్ధి గురించి చర్చించి త్వరలోనే మేయర్,ఎంఎల్ఎ గార్లతో కలిసి బాలవిహార్ పార్క్,సండే మార్కెట్ సీసీ రోడ్,12,13వ బ్లాక్ లలో సీసీ రోడ్,నూతన ఆక్టోగొనల్ పోల్స్,సండే మార్కెట్ రోడ్ విస్తారణ లో పోల్,ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ కొరకు,నూతన లైటింగ్,ఇతర ఇతర పనుల కొరకు ప్రారంబోస్తవం జరగనున్న పిమ్మట త్వరత్వరగా పనులు పూర్తి చేయించాలి అని డిసి,అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్.అలాగే త్వరలోనే సుమారు 1.60 కోట్ల సీవరేజ్ లైన్ లు మంజూరు కానున్నాయి కావున వాటి కొరకు సీసీ రోడ్ ల ప్రతిపాదన పూర్తి చెయ్యాలి అని సీసీ రోడ్ కొరకు నిధులు మంజూరు చేయిస్తాం అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే ఈ వేసవికాలంలో కరెంటు సమస్య లేకుండా చూడాలి అని ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియచేసిన కార్పొరేటర్ గారు.జలమండలి అధికారులకు ఈ కాలంలో నీటి సమస్య లేకుండా చూడాలి అని తెలుపడం జరిగింది.శానిటేషన్ సమస్య రాకుండా చూడాలి అని,వారంలో రెండు రోజులు ఉదయం 5 గంటలకు బస్తీ,కాలనీ లలో శానిటేషన్ నిమిత్తం అధికారులకు మార్నింగ్ వాక్ చేయనున్నాము అని తెలిపిన కార్పొరేటర్.పెన్షన్ దారులు పెన్షన్ కావలసిన వారు తమ యొక్క ప్రూఫ్ లతో ఫార్మ్ నింపి పటాన్చెరు,రామచంద్రపురం జిహెచ్ఎంసి కార్యాలయాలలో అందచెయ్యాలి అని కార్పొరేటర్ గారు తెలిపారు.

